క్లుప్తంగా

పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన క్యాలెండర్‌ను బుధవారం మిర్యాలగూడలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శేషగిరి శర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, కార్యాలయ పర్యవేక్షకులు కరుణాకర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా ఆర్గనైజర్ పెసర యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి, శ్రీకాంత్, విజయ్, మహేష్, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

అర్చకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ : చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఆచార్యపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ బ్రాహ్మణ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం మిర్యాలగూడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ శ్రీనివాస్‌శర్మకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్చకుడిపై దాడి హేయమైన చర్య అని, ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు లక్ష్మీనారాయణశర్మ, అనంతకృష్ణశర్మ, రబరినాథ్ శర్మ, సాంబయ్యశర్మ, రామ్మోహన్‌శర్మ, నాగేందర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

1104 యూనియన్ ఆవిర్భావ వేడుకలు



యూనియన్ జెండా ఆవిష్కరిస్తున్న డివిజన్ అధ్యక్షుడు షఫీఖాన్

మిర్యాలగూడ : పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ఆవరణలో 1104 విద్యుత్ యూనియన్ సంఘం 75వ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను డివిజన్ అధ్యక్షుడు ఎండీ.షఫీఖాన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంఘం స్థాపించిన నాటి నుంచి నేటి వరకు విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతుందన్నారు. విద్యుత్ కార్మికులు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి డి.నరేందర్‌రెడ్డి, సీతారాములు, మోతీలాల్, గౌస్, సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామ్మూర్తి, కృష్ణ, రాంరెడ్డి, పర్వతాలు, కార్మికులు పాల్గొన్నారు.

1104 యూనియన్ డిండి సెక్షన్ లీడర్‌గా శివశంకర్

డిండి : పట్టణానికి చెందిన సింగజోగి శివశంకర్ విద్యుత్ 1104 యూనియన్ మండల నూతన సెక్షన్ లీడర్‌గా నియమితులయ్యారు. 1104 యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు టి.జైపాల్‌రెడ్డి, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనువాసులు, వెంకటేశ్వర్లు, నరేందర్, ప్రతాప్‌రెడ్డి, ప్రేమయ్య, ప్రభాకర్, సూర్య, ఆంజనేయులు, పాపయ్య, శ్రీధర్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీయూపీఎస్‌లో మిమిక్రీ

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యపై ఆసక్తి కనబరిచేలా, మానసికానందం కల్పించేలా మిమిక్రీ కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంజనీకుమార్ మిమిక్రీతో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏకాగ్రత, మొక్కలను పెంచడం, పర్యావరణ పరిరక్షణ, ఇష్టపడి చదవడం వంటి తదితర అంశాలపై టెక్నిక్స్‌తో పిల్లలను అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జెసికా, సహదేవి, ప్రసన్నకుమారి, చైతన్య పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరణ

వేములపల్లి : సూర్యాపేట జిల్లాలోని దురాజ్‌పల్లిలో ఈనెల 16వ తేదీ నుంచి జరిగే లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర పోస్టర్‌ను బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చేగొండి మురళియాదవ్, గుండెబోయిన సైదులుయాదవ్, చిర్ర సాంబమూర్తి, జవ్వాజి సత్యనారాయణ, లక్ష్మయ్య, మల్లయ్య, కృష్ణయ్య, సతీష్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలి

హాలియా : వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ అన్నారు. బుధవారం పేరూర్ సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లోని ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల రిజిస్టర్లు పరిశీలించారు. డ్యూ లిస్ట్ రిజిస్టర్, ఈడీడీ రిజిస్టర్, హైరిస్క్ రిజిస్టర్, పీఎన్‌సీ రిజిస్టర్, సెషన్ సైట్ రిజిస్టర్లను పరిశీలించి ఆశ కార్యకర్తలకు పలు సూచనలు సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరుమలనాథుని కల్యాణం



దర్శనానికి బారులుదీరిన భక్తులు



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

తిరుమలగిరి : మండల పరిధిలోని అలివేలు మంగమ్మ సమేత శ్రీతిరుమలనాథస్వామి గుట్ట అశేష భక్త జనంతో కిక్కిరిసిపోయింది. ప్రతి సంవత్సరం నాగశుద్ధ పౌర్ణమి రోజున నిర్వహించే స్వామి వారి కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా కనువలపండువగా సాగింది. మొదటగా స్వామి, అమ్మవార్లను 2500 అడుగుల ఎత్తుగల తిరుమలనాథుడి కొండ నుంచి కొండ కింద ఉన్న కల్యాణ మండపం వద్దకు ప్రత్యేక పల్లకిలో తీసుకువచ్చారు. వేద పండితులు రాయపోలు మురళీకృష్ణ శర్మ అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ తంతు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ బీసన్న, ఎస్‌ఐ వీరశేఖర్ పటిష్ట చర్యలు చేట్టారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి కల్యాణంలో పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, దేవస్థాన చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, నాయకులు వెంపటి శ్రీనివాస్, కుందూరు వెంకట్‌రెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల పందేలకు పెరిగిన ఆదరణ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నేటి సమాజంలో ఎడ్ల పందేలకు ఆదరణ పెరిగిందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శ్రీ అలివేలు మంగమ్మ సమేత శ్రీతిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పందేలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎడ్ల పందేలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతిని, సంప్రదాయాలు ఇతర ప్రాంతాలకు తెలుస్తాయని అన్నారు. ఈ పోటీల్లో మొత్తం 8 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, దేవస్థాన చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, పగడాల నాగరాజు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న జానారెడ్డి, జైవీర్‌రెడ్డి



ఎద్దుల పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

సమ్మక్క - సారలమ్మ జాతర ప్రారంభం



వనదేవతలకు అక్షింతలు సమర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర : మండలంలోని పొట్టిచల్మ ఎక్స్ రోడ్డు వద్ద పవిత్ర కృష్ణా నది సమీపంలో వనదేవతలైన సమ్మక్క–సారలమ్మ జాతర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు వనదేవతలను సందర్శించి అక్షింతలు సమర్పించారు. వనదేవతల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జైవీర్‌రెడ్డి నిలువెత్తు బంగారాన్ని సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారు. వీరిని ఆలయ ప్రధాన పూజారులు గుంజ అంజమ్మ, గుంజ కృష్ణంరాజు, నాగపురి లక్ష్మీల ఆధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, ఆంగోతు భగవాన్‌నాయక్, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కొండమల్లేపల్లి : కొత్త ఉద్యాన పంటలను ప్రోత్సహించే దిశగా పరిశోధనలు సాగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లిలోని ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పరిశోధన కేంద్రం ద్వారా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన కేంద్రంలో బత్తాయి, నిమ్మ పంటలకు సంబంధించి పరిశోధనలతో పాటు రైతులకు అందజేస్తున్న మేలైన మొక్కలకు సంబంధించి వివరాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాళ్లు, రప్పలు ఉన్న ప్రాంతాల్లో కుంకుడు పంటను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయం సహకారం తీసుకోవాలని సూచించారు. ఉద్యానవన పరిశోధన కేంద్రంలో నర్సరీ పెంచేందుకు ప్రభుత్వానికి రూ.25 లక్షలతో ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకుడు సాయిబాబా, సీనియర్ సైంటిస్ట్ రాజుగౌడ్, ట్రైనింగ్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ఆలగడపలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలో ఎంపీటీసీ స్థానాలైన అవంతీపురం, ఆలగడప, రాయినిపాలెం, కాల్వపల్లి, ఊట్లపల్లి, తక్కెళ్లపాడు, తడకమళ్ల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలమైన పునాదులని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్, గాయం ఉపేందర్‌రెడ్డి, బసవయ్య గౌడ్, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సీఐ నవీన్ కుమార్

చింతపల్లి: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సీఐ నవీన్ కుమార్ సూచించారు. చింతపల్లి మండలం గోడుకొండ్ల వీటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ గేమ్ లకు ఇతర విష సంస్కృతికి దూరంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. వాటన్నింటిని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుంచే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. బుధవారం మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ మైదానంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతర సాధనతో క్రీడల్లో విజయం సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు వీరబాబు, నాగార్జున, జనార్దన్‌గౌడ్, ఎస్‌ఐలు లోకేష్, సైదిరెడ్డి, శేఖర్, గోపాల్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఎంఈఓ బాలు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, షాహీద్, లెనిన్, మురళి, లచ్చయ్య, క్రీడా మైదానం నిర్వాహకులు ఏచూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : యజమాని ధ్రువీకరణ పత్రాన్ని చించివేయడంతో పాటు దురుసుగా మాట్లాడిన లావూడితండా గ్రామ కార్యదర్శి బి.వాణిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పానుగోతు హుస్సేన్ కోరారు. ఈమేరకు బుధవారం మిర్యాలగూడలోని డీఎల్‌పీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఇంటి భూమి గ్రామ పంచాయతీ రికార్డుల్లో ఉందని, 2021 మార్చి 15వ తేదీన అప్పటి గ్రామ కార్యదర్శి తన పేరుతో యాజమాని ధ్రువీకరణ పత్రం ఇచ్చినట్లు తెలిపారు. కానీ హద్దులు లేనందున పూర్తి వివరాలతో కూడిన ఆస్తి విలువ ధ్రువీకరణ పత్రం జారీ చేసి ఇవ్వమని 2025 జనవరి 16వ తేదీన తిరిగి గ్రామ కార్యదర్శి వాణికి దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లగా దరఖాస్తు తీసుకోకుండా దురుసుగా మాట్లాడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్క మళ్ల వెంకటయ్యగౌడ్, జీవన్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, నర్ర బాలు, సత్యం, నర్యానాయక్, శంకర్, బిక్కు నాయక్, మధు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ప్రభుత్వ భూమి స్వాధీనం



ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ హరిబాబు, సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని బుధవారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం భూములను మండల తహసీల్దార్ హరిబాబు.. సిబ్బందితో కలిసి పరిశీలించి మాట్లాడారు. కొత్తగూడెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ భవనం తదితర ప్రాంతాల్లో కొంత మంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వాటిలో గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఆయా భూములను శుభ్రం చేయించి ప్రభుత్వ సముదాయాలను నిర్మిస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్‌ఐలు బాణావత్ సత్యనారాయణ, ఠాగూర్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి, పంచాయితీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. బుధవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ఎస్‌ఎఫ్‌ఐ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో చరణ్, రాజేష్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

చలి తీవ్రతతో వరికి తెగుళ్లు



సుబ్బారెడ్డిగూడెంలో వరి పొలాలను పరిశీలిస్తున్న ఏఓ సైదానాయక్

మిర్యాలగూడ : రాత్రి వేళలో చలి తీవ్రత అధికంగా ఉండడంతో వరి పంట తెగుళ్ల బారిన పడుతుందని ఏఓ ధీరావత్ సైదానాయక్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. చలి తీవ్రతతో మెడవిరుపు తెగులు వచ్చే అవకాశం ఉందన్నారు. అధిక యూరియా వాడడం వల్ల కూడా తెగుళ్లు సోకుతాయన్నారు. కావున యూరియా మోతాదును తగ్గించాలన్నారు. తెగుళ్ల నివారణ చర్యల కింద ఎకరాకు ట్రైసైక్లోజోన్ 0.6 గ్రాములు, అజోస్ట్రోబిన్, మ్యాంగోజెప్ మందులు 2.5 గ్రాములను పిచికారీ చేసుకోవాలన్నారు. కాండంలో పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పీ 1.5 గ్రాములు, ఇన్సిపియో 0.6 మాల్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు రంగారెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో కేఎల్‌ఎన్ విద్యార్థుల ప్రతిభ



శ్రీకళ



శ్రీరామ్

మిర్యాలగూడ : జేఈఈ మెయిన్స్ సెషన్- 1 ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్‌ఎన్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో 96 పర్సంటైల్‌కు పైగా సాధించి ప్రతిభ చాటినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ తెలిపారు. కళాశాలకు చెందిన జి.శ్రీకళ 96.475, బి.సర్దిష్ 94.497, పి.రంగా 92.210 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ విభాగాల్లో అడ్వాన్స్‌కు సెలక్ట్ అయిన వారు మరో 20 మంది ఉన్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు పీఎల్‌ఎన్.రెడ్డి, నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి అభినందించారు.

శాంతినికేతన్ విద్యార్థులు..

త్రిపురారం : మండలంలోని శాంతి నికేతన్ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న మోగావత్ శ్రీరామ్ జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథ్స్‌లో 97 శాతం మార్కులతో మొత్తం 85 శాతం పర్సంటేజ్ సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి శ్రీరామ్‌ను కళాశాల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్, తదితరులు అభినందించారు.

సంత్ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న కమిటీ నాయకులు

అడవిదేవులపల్లి : మిర్యాలగూడలో ఈనెల 15వ తేదీన ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని విజయవంతం చేయాలని అడవిదేవులపల్లి మండల కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం అడవిదేవులపల్లిలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జయంతి ఉత్సవానికి గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో ఆ కమిటీ నాయకులు బాలునాయక్, శ్రీనునాయక్, సేవ్యానాయక్, అశోక్‌నాయక్, లాలునాయక్, పకిరానాయక్, బంగారు, బాలు, దేశ్యానాయక్, రవీందర్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సుంకిశాల ముత్యాలమ్మ జాతర

పెద్దవూర : మండలంలోని రామన్నగూడెం తండా వద్ద కొనసాగుతున్న సుంకిశాల ముత్యాలమ్మ జాతరకు రెండవ రోజు బుధవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. దేవాలయం పరిసరాలతో పాటు, నాగార్జునసాగర్–హైదరాబాద్ ప్రధాన రహదారి భక్తులతో రద్దీగా మారింది. ఆలయ పూజారి రమావత్ లచ్చీరాంనాయక్, ఆలయ కమిటీ చైర్మన్ రమావత్ మోహన్‌నాయక్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పీఆర్సీ విడుదల చేయాలి

దేవరకొండ: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యం 4విడుతలు, పీఆర్సీ వెంటనే విడుదల చేయాలని దేవరకొండ మండల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. బుధవారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెల్త్‌కార్డులపై రిటైర్డ్ ఉద్యోగులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం పట్టణానికి చెందిన అంకం నాగరాజు చెక్కపై తయారు చేసిన సత్యమే వజయతే అనే మోడల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి నరసింహ, గంగిడి దామోదర్‌రెడ్డి, పంగునూరి లింగయ్య, గంధం వసంత, యూసుఫ్‌షరీఫ్, శాంతకుమారి, నారాయణరెడ్డి, ఐజాక్, వనం బుచ్చయ్య తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుతా

హాలియా : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతానని వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు పులి పాపయ్య మాట్లాడారు. గత 35 ఏళ్ల నుంచి సామాజిక సమస్యలపై చిత్త శుద్ధితో పని చేసిన ఉపాధ్యాయ ఉద్యమ నేత గోపాల్‌రెడ్డి అని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

పెద్దవూర : మండలంలోని పొల్తీతండాలో మహాలక్ష్మమ్మ పర్వదినం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి బుధవారం బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొల్తీతండా రూ.15116లు, ద్వితీయ బహుమతి తంగెళ్లతండా రూ.10116లు, తృతీయ బహుమతిని బట్టుగూడెం రూ. 8016లు, నాలుగో బహుమతిని వెల్మగూడెం రూ.6016లు గెల్చుకున్నాయి. వీరికి నగదు బహుమతితో పాటు షీల్డులను ప్రదానం చేశారు. బహుమతి దాతలు పొల్తీ శ్రీనునాయక్, పొల్తీ రంజిత్‌నాయక్, హరిలాల్, వీరాసింగ్, సేవ,శ్రీనునాయక్, జగన్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

పెద్దవూర : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ స్టేషన్‌ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలపై గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధీర్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈ నెల 11వ తేదీన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ స్టేషన్‌ల జాబితాలను ప్రదర్శించినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్‌ల చేర్పులు, మార్పులపై చర్చించుటకు ఉదయం 11.30 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని సూచించారు.

బధిర విదార్థులకు అన్నదానం



మాట్లాడుతున్న ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్

కొండమల్లేపల్లి : మండల కేంద్రం సమీపంలోని జేత్యతండా వద్ద ఉన్న సాలిడార్ బధిరుల పాఠశాలలో బధిర విద్యార్థులకు యాదాద్రి ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో మిరాకిల్స్ టీమ్ అధ్యక్షుడు జక్క విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇక నుంచి తమ కంపెనీ తరఫున ప్రతినెలా రెండు విడతలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు, యూనిఫాం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. యాదాద్రి ఇన్‌ఫ్రా సభ్యులు రేణుక, సత్యనారాయణ, లక్ష్మయ్య, శ్రీనివాస్, నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వినోద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పరామర్శ

వేములపల్లి (మాడ్గులపల్లి) : మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లా రంగారెడ్డి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి బుధవారం గ్రామానికి చేరుకొని రంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట శేఖర్‌రెడ్డి, మోహన్, భిక్షంరెడ్డి, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

ధ్యానంతో ఏకాగ్రత పెంపొందుతుంది



ధ్యానంలో పాల్గొన్న జానారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ధ్యానంతో ఏకాగ్రత పెంపొందుతుందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని రంగుండ్ల గ్రామపంచాయితీ పరిధిలోని తిరుమలనాథ పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రాన్ని ఆయన సందర్శించి ధ్యానం చేశారు. గుజరాత్ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన శ్రీచక్రం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, పాల్గొన్నారు.